సీరియల్

# తిమోతి

6

## (అపొస్తలుడు మూడవభాగం)

– కొడవటికంటి

ప్రధానయాజకుడు అతనికి పట్టణంలో ఘనస్వాగత సత్కారాలు చేసి అతని పేరట దేవునికి బలులు అర్పించి దానియేలు గ్రంథంలో 8:21, 11:3 లోని ప్రవచనాలు అతని గురించి వ్రాయబడినవని చెప్పాడు. అందుకు అలగ్జాండరు యూదులకు తన రాజ్యంలో అనేక రాయితీలు కల్పించాడు. చాలామంది యూదులు అలగ్జాండరుతో ఈజిప్టు దేశం వెళ్ళి అక్కడ స్థిరపడిపోయారు. ఆ విధంగా స్థిరపడ్డ యూదుల సంఖ్య ప్రభువు జన్మించే కాలానికి లక్షకు చేరింది.

హేరోదు శిశువైన ప్రభువును చంప చూచినప్పుడు మరియమ్మ యోసేపులు ఐగుప్తులో దాదాపు ఒక సంవత్సరం వారి మధ్యనే నివసించారు. అంతేకాదు ఐగుప్తులో యెహోవా దేవుని పేరట ఆలయం కూడా కట్టబడింది” అని చెప్పాడు లూకా. తిమోతి ఆశ్చర్య పోతూ “అదెలా సాధ్యం, యెరూషలేములోనే కాని మరెక్క డను ఆలయం ఉండకూడదని అంటారు కదా. అలాగే సన్బల్లటు గెరాజీము కొండ మీద దేవాలయం కట్టిస్తే మెకబీస్ కాలంలో దాని పడగొట్టారు కదా” అన్నాడు. “నిజమే, ఈ ప్రశ్నకు ఐగుప్తులో క్రీస్తు పూర్వం 146వ సంవత్సరంలో టోలమీ ఫిలేటారు పరిపాలనలో ఒనియాస్ అనే యాజకుడు దేవాలయం కట్ట ప్రారంభించాడు. నీవడిగినట్లుగానే ఆనాడు యూదయ నుండి వలస వచ్చిన యూదులు ఆయనను అడిగారు. అందుకు ప్రతిగా యెషయా ప్రవచనాన్ని చూపించాడు. యెషయా 19:19లో ఆ దినాన ఐగుప్తు దేశము మధ్యను యెహోవాకు ఒక బలిపీఠమును దాని సరిహద్దునొద్ద యెహోవాకు ప్రతిష్ఠితమైన యొక స్తంభమును ఉండును అది ఐగుప్తుదేశంలో సైన్యములకధిపతియగు యెహోవాకు సూచనగాను, సాక్ష్యార్థంగాను ఉండును అనే వచనంను చూపించాడు” అని చెప్పాడు లూకా తిమోతివైపు చూస్తూ.

తల వంచుకొని వింటున్న తిమోతి లూకా ముఖంలోకి చూశాడు. నిద్రలో నుండి తేరుకున్న వాడిలా చూస్తూ చిన్నగా నిట్టూర్చి “ఈ చరిత్ర అంతా ఎప్పుడు తెలుసుకున్నారు” అడిగాడు తిమోతి.“నేను ప్రభువుని అంగీకరించి ఇప్పటికి 5 సంవత్సరాలు గడచినవి. నాటి నుండి ప్రభువు చరిత్ర పరిశోధిస్తున్నాను” అని చెప్పాడు లూకా అలసిపోయిన వానివలె. “ఇంక వెళ్దామా సబ్బాతు సమీపిస్తుంది” అన్నాడు పడమర కొండల్లోకి కృంగుతున్న సూర్యుని చూస్తు. ఇద్దరూ లేచి నిలబడి కొంచెం దూరం నడచిన తర్వాత లూకాకి తెలిసిన వ్యక్తి ఎవరో ఆయనను కలిసికొని మాట్లాడుతున్నాడు. తిమోతి ఒక్కడే అక్కడ నిర్మించబడిన త్రాగునీటి స్తంభం వద్ద కొంచెం నీరు త్రాగి ఒక అరుగు మీద కూర్చున్నాడు. ఒంటరిగా ఉన్నప్పుడు ఎప్పుడూ లోయి అవ్వ గుర్తుకొస్తుంది. తనకు ఉహ తెలిసినప్పటినుండి ఆమె తనను పెంచింది. సాయంకాలం సబ్బాతు ప్రారంభంకాగానే ఇల్లు దాటనిచ్చేది కాదు. ఇప్పుడు ఆమె ఏం చేస్తుందో అని ఆలోచనలో పడ్డాడు. లుస్త్రలో తన స్నేహితులు, సంఘస్తులు అందరూ జ్ఞాపకం వచ్చారు. ఈ క్రొత్త జీవితం ఎంతకాలనికి అలవడుతుంది అనుకున్నాడు.

లూకా ఏర్పాటు చేసిన బస చాలా బాగుంది. పౌలు తన గదిలో కూర్చుని ఏదో వ్రాస్తున్నాడు. సీల బయట నడవలో నిలబడి ఎవరితోనో మాట్లాడుతున్నాడు. చలి కాలం ప్రారంభమవుతున్నట్లుగా అనిపిస్తుంది. ఉదయం ఏడు గంటలకు అంతా కలసి ప్రార్ధన కూటము వద్దకు వెళ్ళే ముందు కొండశిఖరం మీద కట్టబడిన దేవాలయం చూడాలని అనుకున్నారు. ఆ దేవాలయం అలగ్జాండరు తండ్రియైన రెండవ ఫిలిప్పు గ్రీకు దేవుడైన హిసస్‌కు కట్టించాడు. ఆ దేవాలయం చుట్టూ ఉన్న ఖాళీ స్థలంలో పదవీ విరమణ చేసిన రోమా సైనికుల నివాసాలున్నాయి. ఇప్పటికి 80 సంవత్సరాల క్రితమే క్లియోపాత్రతో జరిగిన

యుద్ధంలో కైసరునకు సహాయపడిన యోధుల నివాసాలు ఈ కొండమీద కట్టించబడినవి. క్రీస్తుపూర్వం 31లో జరిగిన ఆక్షమ్ యుద్ధం తరువాత ఈజిప్టు రాణి ఆత్మహత్య చేసుకొని మరణించింది. ఆమె ప్రియుడైన మార్కుఏంటనీ అనబడే రోమా ఏలికలలో ఒకడు మరణించటం ద్వారా రోమా సామ్రాజ్యం ప్రపంచంలో ఎదురులేని సామ్రాజ్యంగా ఎదిగింది. కొండమీద దేవాలయం నుండి ప్రార్థనా స్థలానికి దారి పట్టారు. బాటంతా బ్రహ్మాండమైన రాళ్లచే పరచబడినది. ఒక్కొక్క రాయి చదరంగా ఉండి ఆరు అడుగుల పొడవు, నాలుగు నుండి ఆరు అంగుళాల మందంతో ఉన్నాయి. ప్రయాణించే రథాల వల్ల ఎప్పుడూ ఆ రాళ్ళ మీద అరుగుదల కనిపిస్తుంది. ఆ బాటనుండి ఉత్తరంగా ఒక మైలు నడిస్తే ఒక నది ప్రక్కన యూదుల ప్రార్థనా స్థలం ఉంది. ఆ నది పది, పన్నెండు గజాల కంటే వెడల్పు లేదు. కానీ నీళ్ళు మాత్రం ఎప్పుడూ ఉంటాయి. ఆ నది ప్రక్కగా వచ్చినప్పుడు చుట్టూ ప్రహరీ కట్టబడిన చోటు కనిపించింది. బయట కొందరు స్త్రీలు కనిపించారు. లోనికి ప్రవేశించినప్పుడు నలుగురు పురుషులు మాత్రమే ఉన్నారు. మిగిలిన వారంతా స్త్రీలు. పురుషులు మాత్రం పౌలును చూసిన వెంటనే స్వాగతం పలుకుతున్నట్లుగా అందరూ లేచి నిలబడ్డారు. ఒకరిని ఒకరు పరిచయం చేసుకున్న తరువాత ఆరాధన ప్రారంభమవుతుంది.

పౌలు వద్దకు ఒక స్త్రీ వచ్చి చాలాసేపట్నుంచి మాట్లాడుతుంది. ఆరాధనకు చాలా సమయం ఉన్నందున పౌలు ఆమెకు ప్రభువు సువార్తను చెప్తున్నాడు. ఆయన ముఖం ఇప్పుడు వెలుగుతున్నట్లుగా ఉంది. ఆరాధన అయిపోయిన తరువాత ఆ స్త్రీ పేరు లూదియా అని తెలిసింది. ఆమె తన బిడ్డలతో కూడ పౌలు వద్దకు వచ్చింది. సీల వారి కుటుంబ సభ్యులందరికీ ఆ నదిలో బాప్తిస్మం ఇచ్చాడు. తర్వాత ఆమె పౌలును తన యింటిలోనే బస చేయమని కోరింది. "నలుగురికి అతిథి సత్కారాలు చేయటం కష్టం, అంతేగాక ఎన్నిరోజులు ఇక్కడ సేవ చేస్తామో మాకే తెలియదు" అన్నాడు పౌలు. కాని లూదియ మాత్రం వదల్లేదు. చాలాసేపు పౌలును బ్రతిమిలాడి చివరకు నేను ప్రభువునందు విశ్వాసం గలదాననని మీరు ఎంచితే నా యింటికి వచ్చి బస చేయండి అన్నప్పుడు ఇక చేసేది లేక పౌలు అందరితో కలిసి లూదియ ఇంటికి వెళ్ళారు. లూదియ ఇల్లు చాలా పెద్దది. సామాను సర్దుతూ ఆలోచిస్తున్నాడు తిమోతి. లూకా ప్రక్కగా వచ్చి క్రింద చాపమీద కూర్చున్నాడు. తిమోతి ముఖంలోకి చూస్తూ "ఏంటీ ఆలోచిస్తున్నావు?" అని అడిగాడు లూకా. తిమోతి చిన్నగా నవ్వి "యూరపులో మొదట బాప్తిస్మం తీసికొని సంఘంలో చేర్చబడిన వారు ఒక స్త్రీ. ఆమె కూడా చిన్నాసియాకి సంబంధించినది. ఇక యూరపు వాసులు ఎప్పుడు ప్రభువును విశ్వసిస్తారో" అన్నాడు. "లూదియా అనేది ఒక గ్రామం పేరు. ఆమె తుయతైరలోని లూదియ నుండి ఇక్కడకు వచ్చింది. అందువల్ల ఆమెను లూదియా" అని పిలుసున్నారు. "సాయంకాలం ఎపఫ్రా అనే సహోదరుని ఇంటివద్ద ప్రార్థన" అన్నాడు లూకా. సాయంకాలం కొంచెం పొద్దుగుంకే సమయాన బయలుదేరారు. లూదియ కూడా వారితో ఎపఫ్రా ఇంటికి బయలుదేరింది. చావడి వద్దకు వచ్చేటప్పటికి పెద్దగా కీచుగొంతుతో ఒక యౌవనస్తురాలు బాట కుడిప్రక్కన ఉన్న గుంపులో వుండి "ఈ మనుష్యులు సర్వోన్నతుడైన దేవుని దాసులు వీరు మీకు రక్షణ మార్గము ప్రచురించువారైయున్నారు" అని వెంటనే పెద్దగా నవ్వటం మొదలుపెట్టింది. **(సశేషం)**


**మీరు బ్యాంక్ అకౌంట్ ద్వారా చందా పంపవలసిన బ్యాంక్ అకౌంట్ వివరాలు**

| | |
|---|---|
| **Name** | **: K. Joseph** |
| **A/c Number** | **: 10957380353** |
| **Bank** | **: State Bank of India Main Branch, Ongole** |
| **IFSC Code** | **: SBIN0000890** |

మీ చందాను నెట్‌బ్యాంకింగ్ ద్వారానే పంపాలి. చందా పంపిన తర్వాత 9440217726 కి ఫోన్ చేసి చెప్పాలి లేదా మీరు కట్టిన మొత్తము, ట్రాన్‌సాక్షన్ నంబరు మెసేజ్ చెయ్యాలి.

# బైబిలు కథలు -యెహోషువ

పిల్లలూ బాగున్నారా? ఈ నెలలో మీకు వేసవి సెలవులు ఇస్తారు కదా! మరి ఈ వేసవి సెలవులలో ఏం చెయ్యాలనుకుంటున్నారు. చాలామంది వేరే ఊర్లలో ఉన్న బంధువుల ఇళ్ళకు వెళ్తుంటారు కదా! ఎప్పుడు సెలవులు వచ్చినా బంధువుల ఇళ్ళకు వెళ్లటం నా చిన్నతనం నుండి చూస్తున్నాను. మరి ఈ సెలవులను మనం దేవునికి ఇష్టంగా గడిపితే దేవుడు మనకి బోలెడన్ని ఆశీర్వాదాలు ఇస్తాడు కదా! అయితే మీరు ఈ సెలవులలో బైబిల్‌ను ఒకసారి పూర్తిగా చదవండి.

మోషే చనిపోయాక దేవుడు యెహోషువను తన ప్రజలకు నాయకుడుగా ఎన్నుకున్నాడు. ఈ యెహోషువా తండ్రి పేరు నూను. యెహోషువ మోషేకు నమ్మకమైన పరిచారకుడు. యెహోషువ అసలు పేరు హోషేయ. అయితే మోషే అతనికి యెహోషువ అని పేరు పెట్టాడు. యెహోషువ పూర్ణహృదయంతో దేవున్ని అనుసరించి దేవుని ద్వారా మంచి సాక్ష్యాన్ని పొందినవాడు.




దేవుడు యెహోషువతో మోషేకు తోడైఉన్నట్లు నీకును తోడైయుంటాను. కాబట్టి నీవు భయపడక ఇశ్రాయేలు జనాన్ని కనాను దేశానికి నడిపించు, ఆ దేశాన్ని నేను మీకు అప్పగిస్తాను, అయితే మీరు మోషే ఇచ్చిన ధర్మశాస్త్రమును జాగ్రత్తగా ఆచరించాలి అని చెప్పాడు. అప్పుడు యెహోషువ ఇశ్రాయేలు పెద్దలతో దేవుడు యొర్దాను అవతల ఉన్న కనాను దేశమును మనకివ్వబోతున్నాడు. కాబట్టి ప్రయాణానికి సిద్ధముగా ఉండమని చెప్పెడు. యొర్దాను అవతల ఉన్న మొదటి పట్టణము యెరికో. కాబట్టి ముందుగా యెరికోను ఆక్రమించాలి. ఆక్రమించాలి అంటే అది ఎలాంటి పట్టణమో తెలుసుకోవాలి కాబట్టి ఆ పట్టణాన్ని వేగు చూడడానికి ఇద్దరు మనుష్యులను యెరికోకి పంపాడు యెహోషువ.

వేగు చూడడానికి వెళ్ళిన ఇద్దరు యెరికోలో ఉన్న రాహాబు అనే వేశ్య ఇంటికి వెళ్ళారు. అయితే ఈ విషయం తెలుసుకున్న యెరికో రాజు ఆ వేగుల వారిని పట్టుకొని రమ్మని మనుష్యులను రాహబు ఇంటికి పంపాడు. రాజు పంపిన మనుష్యులు వేగుల వారిని గురించి రాహాబును అడిగినప్పుడు వాళ్ళు ఇక్కడికి వచ్చారు కానీ చీకటి పడకముందే ఇక్కడ నుండి వెళ్ళిపోయారు. మీరు ఇప్పుడు వాళ్ళను వెతుకుతూ వెళితే పట్టుకొనవచ్చు కాబట్టి త్వరగా వెళ్ళండి అన్నది. తన మాటలు నమ్మిన ఆ మనుష్యులు వెళ్ళాక రాహాబు మిద్దె మీద జనుపకట్టెల కుప్పలో దాచిపెట్టిన వేగుల వారి వద్దకు వచ్చి మీ దేవుడైన యెహోవా గొప్ప దేవుడని ఐగుప్తు నుండి మిమ్మల్ని తీసుకొనిరావడానికి ఎర్రసముద్రమును పాయలుగా చేసిన విషయాన్ని విన్నప్పుడు మా గుండెలు కరిగిపోయాయి. మీ దేవుడు మీకోసం చేసిన ఆశ్చర్యకార్యాలు విన్నాక మిమ్మల్ని ఎదిరించుటకు ఎవరికి ధైర్యము సరిపోదు. అంతేకాక ఈ పట్టణాన్ని కూడ మీకివ్వబోతున్నాడని నాకు తెలుసు కాబట్టి మీరు ఈ దేశానికి వచ్చేటప్పుడు నేను చేసిన ఈ మేలును బట్టి నన్ను నా కుటుంబాన్ని జ్ఞాపకము చేసుకొని మాకు ఏ హాని చేయక ఉంటారని ప్రమాణము చేయమని చెప్పి తన ఇల్లు ప్రాకారము పైన ఉండటం వలన తాడు వేసి వారిని కిటికీ గుండా క్రిందకి దింపింది. అప్పుడు ఆ వేగుల వారు నీవు చేసిన మేలుకు గుర్తుగా ఈ కిటికీకి ఒక ఎర్రని

తొగరు దారాన్ని కట్టుము. ఎవరైతే ఆ ఇంట్లో ఉంటారో వారికి ఎటువంటి హాని చేయము అని ప్రమాణము చేసి యెహోషువ దగ్గరకి వెళ్ళారు.


వేగు చూచి వచ్చిన ఇద్దరు మనుష్యులు యెహోషువతో దేవుడు ఆ పట్టణాన్ని మనకివ్వబోతున్నాడు, అక్కడి ప్రజలకు మన దేవుని వలన ధైర్యము చెడియున్నది అని చెప్పి రాహాబు తమకు చేసిన మేలు, తాము చేసిన ప్రమాణము అంతా చెప్పారు. యెరికోని చేరాలంటే ముందుగా యొర్దాను దాటాలి. అప్పుడు దేవుడు యెహోషువతో నేను నీకు తోడైయున్నానని అందరికి తెలిసేలా నిన్ను హెచ్చిస్తాను అని చెప్పాడు. అప్పుడు యెహోషువ జనులందరిని సిద్ధపరిచి యాజకులు దేవుని మందసాన్ని మోస్తు ముందు వెళ్ళగా వారి వెనక జనాంగం బయల్దేరారు. మందసాన్ని మోస్తున్న యాజకులు యొర్దానులో కాలు మోపగానే యొర్దానులో ప్రవహించే నీరు ఆదాముపురము దగ్గరనే ఆగిపోయి ఆరిన నేల కనబడగా జనులంతా యొర్దాను దాటారు. జనులందరు దాటిన తరువాత యాజకులు యొర్దాను దాటారు. దేవుడు చేసిన ఈ మేలుకు గుర్తుగా యెహోషువ గోత్రానికి ఒకటి చొప్పున 12రాళ్ళు యొర్దాను నుండి తెప్పించి నిలువబెట్టించాడు. అయితే ఈ విషయం తెలిసిన యెరికో రాజు ఇశ్రాయేలీయులకు భయపడి యెరికో పట్టణంలో ఎవరు ప్రవేశించకుండా ఆ పట్టణ ద్వారాన్ని మూసి వేసారు అంతేకాక యెరికో పట్టణం చుట్టూ పెద్ద ప్రాకారం ఉండేది. ఆ గోడని దాటి యెరికోలో ప్రవేశించడం అసాధ్యం. అప్పుడు దేవుడు యెహోషువతో చెప్పిన ప్రకారము ఇశ్రాయేలీయులలో యోధులు ముందు నడుస్తూ ఉంటే వారి వెనక ఏడుగురు యాజకులు పొట్టేలు కొమ్ము బూరలు ఊదుతూ నడుస్తూంటే వారి వెనక యాజకులు దేవుని మందసాన్ని మోస్తూ వెళ్తుంటే వారి వెనక మిగిలిన ఇశ్రాయేలీయులు దండు మొత్తం నడుస్తూ రోజుకోకసారి యెరికో పట్టణం చుట్టూ తిరిగి మరల తమ పాళానికి వచ్చేవారు. ఇలాగ ఆరు రోజులు చేశారు. ఈ ఆరు రోజులు యాజకులు ఊదే బూరల శబ్దము కాక ఏ శబ్దము చేయక పాళానికి వచ్చేవారు. అయితే ఏడవ రోజు మాత్రం పట్టణం చుట్టూ ఏడు మారులు తిరిగి యాజకులు బూరలు ఊదుచుండగా యెహోషువ జనులతో కేకలు వేయుడి యెహోవా ఈ పట్టణాన్ని మీకు అప్పగిస్తున్నాడు అనగానే ఇశ్రాయేలీయులంతా పెద్దగా కేకలు వేయగా యెరికో గోడలు కూలిపోయాయి. అప్పుడు జనులు యెరికోలో ఉన్న ప్రజల్ని, పశువుల్ని చంపి ఆ పట్టణాన్ని పూర్తిగా ఆక్రమించుకొన్నారు. అయితే రాహాబును ఆమె ఇంటిలో ఉన్న వారికి మాత్రం ఏ హాని చేయలేదు. యెరికో శపితమైనది కాబట్టి ఎవ్వరూ అందులో నుండి ఏమి తీసుకోకూడదని యెహోషువ జనాలకి ఖచ్చితంగా చెప్పాడు.

ఆ తరువాత హాయి పట్టణాన్ని ఆక్రమించడానికి 3000 మంది శూరులు వెళ్ళిరి కాని హాయి వారి ముందు నిలవలేక ఓడిపోయి తిరిగి రాగా యెహోషువ దేవునికి మొర్రపెట్టగా దేవుడు ఇశ్రాయేలీయులు యెరికో పట్టణం నుండి శపితమైనది తీసుకొని పాపము చేశారు అని చెప్పాడు. అప్పుడు గోత్రాలు వారిగా దేవుని యొద్ద విచారణ చేయగా యూదాగోత్రపు వాడైన ఆకాను శపితమైన వాటిలోనుండి ఒక బంగారు కమ్మి, ఒక షీనారు వస్త్రము దొంగిలించినట్టు ఒప్పుకొనగా ఆకాను రాళ్ళతో కొట్టి చంపి పాపాన్ని తీసివేసిన తరువాత దేవుడు చెప్పిన ప్రకారం హాయి పట్టణం మీదకి పోయి వారిని జయించారు. తరువాత గిబియోను మీదకి యుద్ధానికి వెళ్ళి వారిపై గెలిచారు. ఆ యుద్ధంలో దేవుడు వడగండ్ల వాన కురిపించి గిబియోను వారిని చంపెను. అంతేకాక చీకటి పడకుండునట్లు యెహోషువ ప్రార్థించగా దేవుడు సూర్యుని దాదాపు ఒక రోజంతా నిలిపివేయగా అమోరీయులను ఇశ్రాయేలీయులు గెలిచారు.

అలా దాదాపు 31మంది రాజులను యెహోషువ నాయకత్వంలో ఓడించి వారి రాజ్యాల్ని ఆక్రమించుకొన్నారు. యెహోషువ చీట్లు వేసి ఏ గోత్రానికి రావలసిన స్వాస్థ్యమును వారికి పంచి ఇచ్చాడు. యొఫున్నె కుమారుడైన కాలేబుకు అతను అడిగిన హెబ్రోనును స్వాస్థ్యముగా ఇచ్చాడు. ఇశ్రాయేలీయులు ఎలా ఉన్నప్పటికి యెహోషువ మాత్రం నేనును నా యింటివారును యెహోవాను సేవించెదము అని ప్రకటించినవాడు. యెహోషువ 110సంవత్సరములు జీవించాడు. యెహోషువను తిమ్నత్సెరహు అనే ప్రదేశంలో పాతిపెట్టారు. యెహోషువ బ్రతికినంత కాలము దేవుని అనుసరించాడు. మనం కూడ మన జీవితకాలమంతా దేవున్ని అనుసరించాలి.

## <u>ఈ నెల ప్రశ్న - ఏప్రిల్-2018</u>

**ఎజ్రా తండ్రి పేరు ఏమిటి?** (ఎజ్రా)
(రెఫరెన్సు తప్పని సరిగా ఉండాలి)




మీ జవాబు ఈ నెల 20వ తేదీ లోపు మీ పేరు, పత్రిక సీరియల్ నంబరుతో 9440217726 నంబరుకి **SMS** ద్వారా పంపించాలి. సరైన సమాధానం పంపిన వారిలో 'లక్కిడిప్' ద్వారా ఒకరిని ఎంపిక చేసి వారికి రూ. 125/- లు విలువ చేసే **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అనే 1000 పాటలు ఉన్న పుస్తకము బహుమతిగా ఇవ్వబడుతుంది. అయితే ఈ అవకాశం **'చందాదారులకు మాత్రమే'**. అనగా చందా చెల్లించిన వారు మాత్రమే ఈ ప్రశ్నకు జవాబు పంపించాలి. 20వ తేది లోపు చందా చెల్లించే వారు కూడా పాల్గొనవచ్చును.

**మార్చి నెల ప్రశ్నకు జవాబు పంపించిన వారు**
జవాబు : జెకర్యా (2దినవృత్తాంతములు 24:20,21)

1) శ్రీమతి టి.నిర్మల, వెలిగండ్ల, ప్రకాశంజిల్లా
2) శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ, కృష్ణాజిల్లా
3) యం. విక్టోరియారాణి, గోళ్ళవిడిపి, యర్రగొండపాలెం
4) కె.లక్ష్మీప్రియ, ఒంగోలు, ప్రకాశం జిల్లా
5) శ్రీ కె.వి.వి.రమణ, ఎర్రంపాలెం, తూ.గో.జిల్లా
6) శ్రీ పి.చిన్నారావు, విజయవాడ, కృష్ణాజిల్లా
7) శ్రీ టి.చిన్నా, మల్కిపురం, తూ.గో.జిల్లా

---

లక్కిడిప్ ద్వారా **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అను పాటల పుస్తకమును బహుమతిగా పొందిన వారు :
**శ్రీ కె.వి.వి.రమణ, ఎర్రంపాలెం, తూ.గో.జిల్లా**

**బైబిల్ క్విజ్ - 38 ప్రశ్నలకు జవాబులు వ్రాసిన వారు :**

1) **శ్రీమతి కె.సుభద్ర,** కస్తూరిభాపేట, విజయవాడ, కృష్ణా జిల్లా
2) **యం.విక్టోరియారాణి,** యర్రగొండపాలెం, ప్రకాశం జిల్లా
3) **శ్రీమతి.నిర్మలకుమారి,** బలభద్రాపురం, తూ.గో.జిల్లా
4) **శ్రీ వెంకటయ్య గారు,** బద్రావతి, కర్ణాటక
5) **శ్రీమతి బి.సౌజన్య,** విజయవాడ, కృష్ణా జిల్లా
6) **శ్రీమతి కె.వీరమ్మ,** గోగులమూడి, గుంటూరు జిల్లా
7) **శ్రీ కె.లోకేష్,** సారపాక, క్రొత్తగూడెంజిల్లా
8) **శ్రీమతి ఎన్.ప్రేమలత,** కడప, వైయస్సార్ కడపజిల్లా
9) **శ్రీమతి వి.ఉషాకిరణ్** విజయవాడ, కృష్ణాజిల్లా
10) **కుమారి సి.షెఫెల,** దొనకొండ, ప్రకాశం జిల్లా
11) **శ్రీమతి కె.చిట్టి కుమారి,** కేశవదాసుపాలెం, తూ.గో. జిల్లా
12) **వి.సూజన్ప్రిన్సి,** జడ్చర్ల, మహబూబ్‌నగర్. జిల్లా
13) **శ్రీమతి కె.మేరీబ్యూలా,** చింతలపూడి, తూ.గో.జిల్లా
14) **శ్రీ పి.చిన్నారావు,** విజయవాడ, కృష్ణాజిల్లా
15) **శ్రీ కె.అప్పలస్వామి,** దాకమర్రి, విశాఖపట్నంజిల్లా
16) **శ్రీమతి గ్రేస్‌మంజుల,** బెంగుళూర్
17) **శ్రీమతి.వై.విజయకుమారి,** చిలకలూరిపేట ప్రకాశంజిల్లా
18) **శ్రీ కె.బెంజిమెన్,** విజయవాడ, కృష్ణా జిల్లా
19) **శ్రీ టి.చిన్నా,** మల్కీపురం, తూ.గో.జిల్లా
20) **పాస్టర్ జె.జయరాములు,** కాకినాడ, తూ.గో.జిల్లా

లక్కిడిప్ ద్వారా **"నా దూత"** అను పుస్తకమును బహుమతిగా పొందిన వారు :
**శ్రీమతి కె. మేరీబ్యూలా, చింతలపూడి, తూ.గో.జిల్లా**

## <u>బైబిల్ క్విజ్ - 38 జవాబులు</u>

**1.** కోపచిత్తునితో(సామెతలు. 22:24) **2.** నిద్రమత్తు (23:21) **3.** భక్తిహీనులు(24:16) **4.** సాత్వికమైన నాలుక(25:15) **5.** ఘనత(26:2) **6.** ధనము(27:24) **7.** బీదలకిచ్చువానికి (28:27) **8.** వినయమనస్కుడు(29:23) **9.** నాలుగు(30:30) **10.** గుణవతి (31:10) **11.** లోపము గలది(ప్రసంగి 1:15) **12.** బుద్ధిహీనుడు (2:14) **13.** మంటికే (3:20) **14.** జ్ఞానవంతుడగు చిన్నవాడు(4:13) **15.** కష్టజీవులు (5:12) **16.** వారినోటికే(6:7) **17.** నత్యవైనది(7:24) **18.** మరణదినము (8:8) **19.** జ్ఞానము (9:18) **20.** సోమరితనము (10:18)

